
ఈ వారం కథ



# అనుభవం

కె.రాధాకృష్ణ

**అతని రూమ్ తాళంతీసి వుండటం చూసి ఆశ్చర్యపోయాడు మధు. "ఇంత జోరున కురుస్తున్న వర్షంలో నాకోసం ఎవరొచ్చారబ్బా!" ఆలోచిస్తూనే తలుపు తెరిచి లోపలికి ప్రవేశించి ఆశ్చర్యపోయాడు. ఎదురుగా అతని మంచం మీద కూర్చుని వుంది "గీత".**

"గీతా ఈ టైంలో ఇంతవర్షంలో నువ్వు ఇక్కడ....." సంభ్రమంగా ప్రశ్నించాడు.

"అవును, నువ్వు కనపడక వారం రోజులు అయింది కదా? అందుకని చూడాలనిపించి ట్యూషన్ నుండి ఇంటికి వెళ్తూ నేనే వచ్చేసాను. మీ ఇంటి ఓనర్ గారిని అడిగితే రెండో తాళంచెవి మా ఇంట్లోనే వుందని ఇచ్చారు. వచ్చి లోపల కూర్చున్నాను".

"కానీ టైమ్ ఏడవుతోందే. బాగా వర్షంగా వుంది. ఇంత చీకట్లో..." ఇంతలో 'టప్'న కరెంటుపోయి వూరుకున్నది.

"అవ్... ఈ టైంలో కరెంటు తీసాడేంటి" అన్నది గీత.


"ఏంటో రోజూ తియ్యడు. ఈ రోజే... వుండు దీపం వెలిగిస్తాను" అంటూ మంచం దగ్గరికి వెళ్ళి వెనకాల షెల్ఫ్‌లోకి అగ్గిపెట్టెకోసం చేయిసాచాడు మధు. కానీ ఆ మంచంమీదే గీత కూర్చుని వుండటంతో అప్రయత్నంగా ఆమె భుజానికి తగిలింది మధు చేయి. గభాలున వెనకకు రాబోయి గట్టిగా పట్టుకుంది. ఒక నిముషం పాటు ఇద్దరిలోనూ ఎలాంటి కదలికా లేదు. ఒక పరిస్థితి నుండి మరో పరిస్థితికి సడన్‌గా వూహించకుండా మారటంతో ఆ రెండు స్థితుల మధ్యా మనసు ఒక నిముషం పాటు స్తబ్దతకు లోనవుతుంది. అదే ఈ పరిస్థితి. ప్రకృతి రహస్యం చెపుతున్నట్లుగా వుంది. ఇద్దరు ప్రేమికుల సన్నిహితత్వంలో జరగబోయే అద్భుతాలని చూడటం కోపమన్నట్లుగా ఆకాశం మరోసారి మెరిసి వూరుకుంది. ఆ మెరుపులో మరింత మనోహరంగా కనిపించిందేమో అప్రయత్నంగా మధు ఆమె మొహాన్ని చేతులలోకి తీసుకున్నాడు. వారించబోయిన ఆమె చేతులు అతని స్పర్శతో చలనాన్ని కోల్పోయాయి. ప్రకృతిలోని రెండు భిన్న ధృవాలు ఏనాడో సంగమించిన మనసులు, పరవళ్ళు తొక్కుతున్న వయసు, దగ్గర చేర్చిన ఒంటరితనం, రెచ్చగొడుతున్న చీకటి. అతను మూవించాడో లేక ఆమే వేసిందో... అప్రయత్నంగా ఆమె మంచం మీద వాలిపోయింది. ఆమె మొహాన్ని పట్టుకున్న అతని చేతులు మరింత బిగుసుకున్నాయి. ముందుకు వంగిన అతని

**పెద్దవాళ్ళు మనకిచ్చిన స్వేచ్ఛను మనం దుర్వినియోగం చేయకూడదు.**

మొహం ఆమె ముక్కుతో ఢీకొంది. అతని పెదవులు ముందుగా వెళ్ళి ఆమె నుదుటిని చుంబించాయి. తరువాత ఆమె మొహంలో అతనెంతో ఇష్టపడే కళ్ళు, తరువాత అతని చిలిపి పనులను అప్పుడప్పుడు మందలించే ముక్కు అతనికి, చూసిన ప్రతిసారీ ముట్టుకోవాలనిపించే చెంపలు, ఆ తరువాత అతనిని ఎప్పుడూ రెచ్చగొడుతూ వుండే

అధరాలు, క్రిందకు జరుగుతున్న అతని పెదవులు అక్కడ ఆగిపోయాయి. పొంగుతున్న ఇరవై రెండు సంవత్సరాల గ్రీష్మానికి, పంతొమ్మిది వసంతాలు తోడైతే పగ్గాలు వేయటం కష్టం. విడిపోవటం ఇష్టం లేనట్లుగా మరింత ఒద్దికగా ముడిపడుతున్నాయి. క్రిందకు జరుగుతున్న అతని చేతులు శిఖరాలు, నదీ జలపాతాలు, ఎత్తుపల్లాలు, ఏటవాలు ప్రదేశాల గుండా ఎక్కడెక్కడికో ప్రయాణిస్తున్నాయి. మరెక్కడికో చేరాలని అంతుతెలీని లోయలను శోధించాలని ఆత్రంగా, ఆరాటంగా....; పురుషుడి తొలి స్పర్శతో పులకరిస్తున్న ఆమె గుండెలు లయబద్ధంగా కదులుతున్నాయి. ఉత్కంఠతను భరించలేనట్లుగా ఆమె శరీరంలో చిన్న చిన్న కుదుపులు, ఆవేశానికి ఆజ్యంపోస్తున్నట్లుగా కొలిమి నుంచి వెలువడుతున్న గాలులలాగా, ఉఛ్వాసనిశ్వాసాలు, ఒంటి నుంచి విడివడుతున్న బట్టలు, సృష్టి రహస్యాన్ని శోధించాలన్నట్లుగా, ఓసారి విప్పి


**అతనేమీ చెయ్యకపోవటం 'స్టార్టింగ్ ప్రాబ్లమ్' అనుకుంటాను.**



చూడాలన్నట్లుగా, ఆబగా, ఆర్తిగా ఆ రెండు శరీరాలు ముడివేసుకు పోతున్నాయి. ఇంకా దగ్గరగా, గాలి చొరబడలేనంతగా, తేడా లేనంతగా, ఒకే భాగంగా, ఇంకా, ఇంకా.... 'తల ఠంగున నేలకు పొదుముకోవటంతో' నొప్పికి మెలకువ వచ్చింది మధుకి. లేచి చూస్తే అతను మంచం మీదినుండి క్రిందపడివున్నాడు. తన పక్కన నలిగిన దిండు, చెదిరిన బట్టలు, చుట్టూ చూస్తే నైట్ బల్బ్ వెక్కిరించింది. లేచి లైట్ వేసి కుర్చీలో కూర్చున్నాడు. అంటే తను ఇంతసేపూ కలకన్నాడన్నమాట. అతనికి క్రిందటిరోజు జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది.

బయట జోరున వర్షం పడుతోంది. హోరున ఈదురుగాలి. ఎవరో తలుపు కొట్టడంతో అతను వెళ్ళి తలుపు తీశాడు. బయట తడిసిన బట్టల్తో గీత

"గీతా ఈ టైంలో నువ్వా!" ఆశ్చర్యంగా



# ఏకబిగిన మూడు సినిమాలు

మెగాస్టార్ చిరంజీవితో పెద్ద పెద్ద సినిమాలు తీసిన కె.యస్. రామారావు ఇప్పుడు డా. రాజశేఖర్‌తో అంగరక్షకుడు, మాధవితో మాతృదేవోభవ, పూజాభట్‌తో బాయ్‌ఫ్రెండ్ చిత్రాల్ని తీస్తున్నారు. అంగరక్షకుడు షూటింగ్‌ని ముగించుకోబోతోంది. మాతృదేవోభవ కూడా త్వరలోనే చిన్న చిత్రంగా విడుదలవుతుంది. వచ్చే జనవరిలో బాయ్‌ఫ్రెండ్ వచ్చేస్తుంది.

- మానేపల్లి సంపత్‌బాలకృష్ణ.

ప్రశ్నించాడు.

"బైమెంతయింది? ఏడేగా. నువ్వు కనబడక వారం రోజులైంది కదా. నిన్ను చూడాలనిపించి వచ్చేసాను. ఇప్పుడే ట్యూషన్ నుండి ఇంటికివెళ్తున్నాను''.

"సరే ముందు లోపలికిరా. ఇదిగో ముందు తల తడుముకో'' అతను టవల్ ఇవ్వబోయాడు.

"వద్దు నేవెళ్తున్నాను''.

"అదేం అప్పుడే లోపలికి రాకుండానే?''

"లోపలికెందుకు? నిన్ను చూడాలనిపించి వచ్చాను. చూసాను. వెళ్తున్నాను'' అంటూనే అతనేం చెప్తున్నా వినిపించుకోకుండా నీళ్ళు కారుతున్న బట్టల్తో అలానే వెళ్ళిపోయింది.

గీత ఎప్పుడూ ఇంతే. చెయ్యదల్చుకున్న దానికి చెప్పదల్చుకున్న దానికి మించి కొంచెం కూడా అటూ ఇటూ కానివ్వదు అనుకున్నాడు మధు.

"అంటే ఈ రోజు వాకిలా కలవచ్చిందంటే నిన్న జరిగిన ఈ సంఘటన మీద మిగతాదంతా నా వూహ అన్నమాట'' అనుకున్నాడు మధు.

మధు, గీత ప్రేమలో పడి దాదాపు సంవత్సరం అవుతోంది. కుల వ్యత్యాసాలు, ఆస్తి అంతరాలు, సాంప్రదాయ నిబంధనలు ఏవీ అడ్డులేక పోవటంతో వాళ్ళ పెళ్ళికి రెండు నెలల క్రితము పెద్దల ఆమోదముద్ర లభించింది. అతనికి ఉద్యోగం రావటంతో, ఆమె డిగ్రీ పూర్తవటంతో వాళ్ళిద్దరి ప్రేమ శుభలేఖ రూపం దాల్చుతుంది. కానీ అతను మగవాడు కావటంతో వలనిన స్త్రీ సన్నిహితత్వంతో నిగ్రహాన్ని కోల్పుతున్నాడు. మధు అప్పుడప్పుడు గీతా వాళ్ళింటికి వెళ్ళి వస్తువుంటాడు. అలాగే గీత కూడా మధు రూముకు వెళ్ళి వస్తూ వుంటుంది. వయసనేది పరమ కొంటెదని ఆమెకు తెలుసు. అందుకే ఆమె ఎప్పుడు వచ్చినా రెండు నిముషాలకు మించి వుండదు. బాగా ప్రిన్సిపుల్డ్.

"ఏమైనా సరే రేపే గీతని అడగాలి'' అనుకుంటూ పడుకున్నాడు మధు.

తరువాత రోజు పొద్దునే అతను గీత వాళ్ళ ఇంటికి వెళ్ళాడు. సమయం ఎనిమిది గంటలు అవుతోంది. క్రిందటి రోజు బాగా వర్షం కురవటంతో ఆరోజు వాతావరణం బాగా మబ్బుగా వున్నది. ఇంట్లో గీతవాళ్ళ అమ్మా, నాన్నా లేరు. ఫుండరని ఫంక్షన్‌కు వెళ్తారని అతనికి ముందే తెలుసు. ఇంట్లో ఎవరూ లేరు. బాత్రూంలోంచి నీళ్ళ శబ్దం వస్తుంటే అతను అక్కడకు వెళ్ళాడు. లోపల స్నానం చేస్తున్నట్లుగా వుంది. కాలువ గుండా సబ్బు నీళ్ళు బయటకు వస్తున్నాయి. అతను మరింత ఉత్తేజితుడయ్యాడు. "ఏమైనా సరే ఈ రోజు'' నిర్ణయించుకుంటూ హాల్‌లోకి వచ్చి కూర్చున్నాడు.

ఒక అయిదు నిముషాలకు గీత టవల్ చుట్టుకుని హాల్‌లోకి వచ్చింది. అతనిని చూసి ఆశ్చర్యపోతూ "హాయ్ ... ఎప్పుడొచ్చారు?'' అంటూ ప్రశ్నించింది. కానీ అతను జవాబు చెప్పే మూడ్‌లో లేడు. దిగ్గున లేచి ఆమెను గట్టిగా కౌగిలించుకున్నాడు. ఆమె నిరుత్తరురాలయింది. "మధు ఏంటిది! ఈవేళ ఇలా బిహేవ్ చేస్తున్నావు'' అతనిని దూరంగా ఆపటానికి ప్రయత్నిస్తూ అంది. కానీ అతను వినిపించుకునే స్థాయిలో లేడు. ఆమెను ఛాతీకేసి గట్టిగా అదుముకుంటూ, అధరాలను అందుకోబోతూ ఎందుకో ఆమె కళ్ళలోకి చూసాడు. అది అభ్యర్థనో, కోపమో, ఆవేదనో ఏదో అర్థంకాలేదు. కానీ అతని ఆవేశం మీద నీరు చిలకరించినట్లుగా అతను ఆమెను వదిలి వెనక్కి జరిగాడు. ఆమె చప్పున లోపలికి వెళ్ళిపోయింది. ఆమె బట్టలు కట్టుకుని, వచ్చేటప్పటికి అతను కళ్ళుమూసుకుని మొహానికి చేతులు అడ్డుపెట్టుకుని కూర్చుని వున్నాడు.

"మధూ. ఏమిటి ఆలోచిస్తున్నావు?'' అతని పక్కన కుర్చీలో కూర్చుని అతని చేతిమీద చేతిని వేస్తూ అన్నది. గొంతులో గొప్ప లాలన. అతను చప్పున కళ్ళు తెరిచాడు. క్రీంకలర్ శారీ, అదే కలర్ నల్ల అంచువున్న బ్లౌజ్, జడలో కనకాంబరాలు చూడగానే అతనికి తన ప్రియురాలిలా కాకుండా, మూర్తీభవించిన స్త్రీమూర్తిలా గొప్ప గౌరవభావం కలిగింది. మనసంతా నిండిన ప్రేమభావంతో ఆమె కళ్ళు దయని వర్షిస్తున్నాయి. "ఏంటీ, ఈ రోజు మూడ్ బావోలేదా?'' ఆమె మళ్ళీ ప్రశ్నించింది.

"ఏంటి, తప్పేమిటట?'' అతని గొంతులో ఉక్రోషం.

"ఏమిటి తప్పు?'' బయటకు రాబోయిన నవ్వును పెదవి వెనక బిగపట్టిన ధ్వని.

"అదే మనిద్దరం కలిస్తే?''

"అని ఎవరన్నారు?''

"మరి ఎందుకు నన్ను దగ్గిర కానివ్వటం లేదు?''

ఆమె తేలికగా నవ్వేస్తూ "అదేమీ కాదు. మరో ఐదారు నెలల తరువాత అంతా నీ ఇష్టమే కదా'' అన్నది.

"కానీ, నీకింత సన్నిహితంగా వుంటూ నన్ను నేను కంట్రోల్ చేసుకోలేకపోతున్నాను. అయినా మనమిద్దరమూ ఏకమవటానికి అభ్యంతరమేమిటి?''

"ఛ... అభ్యంతరమా, అలాంటిదేమీ లేదు.

●●●

**ఈ పరువాన్ని తాంబూలంలో పెట్టి మన పెళ్ళి కానుకగా నీకు సమర్పించుకుంటాను.**

●●●

**ఆమె మొహాన్ని పట్టుకున్న అతని చేతులు మరింత బిగుసుకున్నాయి.**

కాకపోతే ఎందుకు చెప్తారో, చెప్తారు కదా పెద్దవాళ్ళు? ఇలాంటివన్నీ పెళ్ళి తరువాతే బావుంటాయని. పైగా పెద్దవాళ్ళు మనకిచ్చిన స్వేచ్ఛను మనం దుర్వినియోగం చెయ్యకూడదు. నువ్వన్నట్లు మనకు అభ్యంతరాలు ఏమీలేవు. కాకపోతే మనకున్న ఈ స్వేచ్ఛలో ఏకం అయ్యేంత పరిపూర్ణత లేదు. మనకింకా లైసెన్స్ రాలేదు. ఐమీన్ మ్యారేజ్. ఇప్పుడే ఇలాంటి పనులు చెయ్యబోతే మనలోనే ఏదో గిల్టీకాన్షస్, సంకోచం, భయం ఇలాంటివన్నీ కలుగుతాయి. నేను నీ ప్రేమలో తడిసి, స్నానమాడే మధుర క్షణాలని ఇలాంటి ఫీలింగ్స్ తో గడపటం నాకు ఇష్టంలేదు. పైగా అది ఒక అవసరం కాకూడదు. దీనిని అపురూపంగా భార్యాభర్తలు ఒకరిలో ఒకరు ఐక్యమయ్యే రసపారవశ్యంగా భావించాలి అందుకే....''

''ఎంతమంది ప్రేమికులు పెళ్ళికి ముందే కలవటం లేదు?''

''నిజమే. కలుస్తారు. కానీ, అది అవసరం తీర్చుకునే వుద్దేశ్యమైతే అది ప్రేమ కాదు. అలా కాకుండా ప్రేమికులలో ఒకరి నుండి ఒకరికి ఇంకా ఏదో కావాలనే తపన వుంటుంది. ఎంత సన్నిహితంగా వున్నా ఇంకా దగ్గర కావాలని ఆరాటపడ్తూ వుంటారు. ఆ ఆరాటంలో భాగంగా ఒక్కోసారి వాళ్ళు కావాలి అనుకోకుండానే అది కూడా జరిగిపోతూ వుంటుంది. కానీ మనం తెలిసీ చెయ్యటంలో నాకానందం వుండదు. అందుకే మహాత్మా, ఈ మనసుని, ఈ తనువుని, ఇరవై సంవత్సరాల ఈ పరువాన్ని తాంబూలంలో పెట్టి మన పెళ్ళి కానుకగా, నీకు సమర్పించుకుంటాను. సరేనా? అప్పటి వరకు నాకోసం... ప్లీజ్ మధూ'' అతని ఎదమీద తల ఆన్చి గడ్డం పట్టుకుంటూ అన్నది.

''వుండు, నీకో మంచి కాఫీ పట్టుకొస్తాను'' అంటూ ఆమె లోపలికి వెళ్ళింది.

ఆమె కాఫీ కోసం లోపలికి వెళ్ళగానే అతను బయటకు వచ్చేసాడు. అతనిలో కాస్త మొండితనం ఎక్కువ. ఏమైనా సరే తనకు అనిపించింది కాబట్టి వెంటనే కావాలనుకుంటున్నాడు. కానీ ఆమెను కన్విన్స్ చెయ్యలేక పొయ్యాడు. అందుకే అతనికి ఉక్రోషంగా వుంది. రూమ్ కు వెళ్ళాలనిపించలేదు. దాంతో తన క్లోజ్ ఫ్రెండ్ దగ్గరికి వెళ్ళాడు. అతని పేరు శ్రీరామ్. అతను ప్రతిదీ తేలికగా తీసుకునే రకం. అనుభవించటం కోసమే జీవితం అంటూ వుంటాడు.

''ఏంటిరా అలా వున్నావు'' మధును చూడటంతోనే అడిగాడు శ్రీరామ్.

ఏమీ దాచలేదు. అంతా చెప్పాడు. తనలో ఎంత బలీయంగా వున్నదీ, గీత మాటలు అన్నీ చెప్పాడు.

శ్రీరామ్ తేలికగా నవ్వేస్తూ ''అంతేకదా? నీకా అనుభవం కావాలి. రైట్? సాయంత్రం నేనేర్పాటు చేస్తాగా'' అన్నాడు.

''అంటే....?''

రహస్యంగా చెవిలో చెప్పాడు శ్రీరామ్.

అంతా విని, ''బావుంటుందా?'' ఆశ్చర్యంగా, యాంగ్జయిటీగా అడిగాడు మధు.

''మరి? అది కూడా నీక్వాలిటీ కాదురా! అయినా సాయంత్రం నువ్వే తెలుసుకుంటావుగా'' మర్మగర్భంగా నవ్వుతూ అన్నాడు శ్రీరామ్.

రాత్రి తొమ్మిది గంటలు అవుతోంది. ఆ పట్టణంలోని ఒకమారుమూల ప్రదేశంలోని ఒకి వీధిలోకి వెళ్ళారు మధు, శ్రీరామ్. ఆ వీధిలో వెలివేసినట్లుగా వున్న ఒక ఇల్లు. ఇల్లు డాబుగానే వున్నది. ముందు గదిలో వున్న కుర్చీలో కూర్చున్నారిద్దరూ. ఒక నలభై ఏళ్ళ ఆవిడ వచ్చింది. ఆవిడతో శ్రీరామ్ రెండువందలు తీసి ఆమె చేతిలో పెట్టి, మధు వంక చూసి ఒకసారి కళ్ళు ఆర్పి వెళ్ళిపోయాడు ఆవిడ మధుని రమ్మన్నట్టుగా చెయ్యిచూపి లోపలికి తీసుకువెళ్ళి ఒక బెడ్ రూమ్ లాంటి గదిలో వదిలేసి వెళ్ళిపోయింది. మధుకి ఏం చెయ్యాలో తోచలేదు. రూమంతా కలయ చూసాడు. ఖరీదుగానే వున్నది. గోడలకి ఆడతారల అర్ధనగ్న దృశ్యాలు, మధ్యలో ఖరీదయిన మంచం. అదే పరుపు, తలగడల మీద ఇంతకు ముందే ఎంతమంది తనలా....'' అనుకుంటే అతనికి ఒక రకమైన 'నాసినేటింగ్' ఫీలింగ్ కలిగింది. కూర్చుని ఆలోచించసాగాడు మధు. ''ఎలా వుంటుంది?'' అతనికేమీ ఆలోచనరాలేదు. అతనిలో ప్రస్తుతం అనుభవం మీద ఆరాటం కన్నా గీత తనను 'అబ్జెక్ట్' చేసింది అన్న ఉక్రోషమే ఎక్కువగా ఉంది.

పది నిముషాల తరువాత ఒక నడివయసు స్త్రీ అతనున్న గదిలోకి వచ్చింది. చనువుగా వచ్చి అతనిని ఆనుకుని కూర్చుంటూ అతని తొడ మీద చెయ్యివేసింది. ''చూడు బాబూ పని అయిన తరువాత నన్ను ఇక్కడ వుండమంటే మాత్రం వుండను'' ఆమె నుంచి వచ్చిన మాట అది. ఆమె గొంతులో మార్దవం, మాటలో'ఎమోషన్' లేవు. ఆమె మొహంలోకి పరీక్షగా చూసాడు మధు గీతకంటే ఒక పిసరంత ఎక్కువ అందంగానే వుందనిపించింది. కానీ ఆమె మొహంలో విజ్ఞతలో

## 'అంతటి నటుడు లేడు'



ఈ మధ్య 'రాజ్ కుమార్ సంతోషి', 'రిషీకపూర్'గురించి ఒకటే పొగడ్తల వర్షం కురిపిస్తున్నాడు. ''మనకున్న నటులలో అతను చాలా గొప్పవాడు. మన భారతదేశంలోనే కాదు, ఆసియా మొత్తంలో అటువంటి నటుడు మనకు దొరకడు'' అని చెప్తున్నాడాయన. రిషీకాల్షీట్స్ కోసం అలా పొగుడుతున్నాడా అనుకుంటే అలాంటి అవకాశం లేదు. రాబోయే రెండు సంవత్సరాల దాకా రాజ్ కుమార్ 'డియోల్' నటులతో బిజీగా వున్నాడు.



# రెండు రూపాలు

'జూహీ చావ్లా'ని ఏ పార్టీలోనైనా చూస్తే ఎంతో ముద్దుగా, నమ్రతగా, గౌరవంగా కనిపిస్తుంది. 'ఎంత మంచి అమ్మాయి' అని అనకుండా వుండరెవరూ. కానీ ఇంట్లోను, తోటి కళాకారులతోను ఆమె ప్రవర్తన మరో విధంగా వుంటుంది. తల్లితో గొడవ పడని రోజు వుండదట. ఎప్పుడు చురచురలాడుతుందట. తోటి కళాకారులు రిషీకపూర్, గోవిందా, షారుఖ్ ఖాన్, అమీర్ ఖాన్ మొదలగు వారందరితోనూ ఆమె గొడవ' పడింది. ఆమె దగ్గర హైర్ డ్రెస్సెర్, మేకప్ మాన్, డ్రైవర్‌లు ఎక్కువ కాలం పనిచెయ్యరట!

వచ్చే నిండుతనం, స్త్రీకి పరిపూర్ణతనిచ్చే సిగ్గు, లాలన, ఓదార్పు ఇవ్వేమీ లేవు. ఎర్రగా 'లిప్‌స్టిక్'తో మెరుస్తున్న పెదవులు, సాధ్యమైనంతగా శరీరాన్ని బహిర్గతం చేస్తున్న వస్త్రధారణ అతనేమీ కదలక పోవటంతో 'కొత్తేమో' అనుకుంటూ ఆమె తనే మంచం మీదికి ఒరిగిపోయి అతనిని తన మీదకు లాక్కుంది. అతనేమీ చెయ్యకపోవటంతో "స్టార్టింగ్ ప్రాబ్లమ్ అనుకుంటాను" అని పెద్దగా అంటూ తనే తన బట్టలన్నీ లాగేసుకుంది. అతనిని గట్టిగా గుండెలకేసి అదుముకుంటూ అతని బట్టలను కూడా తనే లాగేయసాగింది. ఒక నిముషం పాటు ఆమె చర్యలని మౌనంగా గమనించి ఆమెను మెల్లగా పక్కకు జరిపి లేచి బయటకు వచ్చేసాడు మధు.

టైము పదవుతూ వుండటమువలన రోడ్లన్నీ నిర్మానుష్యమవుతున్నాయి. జేబుల్లో చేతులుంచుకుని నడుస్తూ ఆలోచించసాగాడు మధు. అతని మనసులో ఆలోచన ఆర్ద్ర పురుగై తొలుస్తోంది. "గీత వంటి మీద నుంచి వస్తున్న నీటిని చూస్తేనే ఉత్తేజితుడనైన నేను, ఇలా ఈవిడ నగ్నంగా శరీరానికి తగిలినా ఆ అందాలను చూడాలని, అందుకోవాలని నాకు అనిపించలేదు. ఎందుకని? గీత చెప్పినది నిజమే! రసాస్వాదనకు కూడా పరిపూర్ణమైన మనసు కావాలి. శృంగారం అంటే రెండు శరీరాల రాపిడి కాదు. రెండు జీవుల మనోహర ఐక్యం, మరో జీవికి ప్రాణప్రతిష్ఠ. కలకాలం ఇద్దరిని ఒకరిగా నిలిపే అనుబంధం. మనసు లేకుండా నగ్నత్వానికి విజ్ఞత లేకుండా అందానికి విలువ లేదు. నా మనసులో గీత మీద నిండివున్న ప్రేమభావం, మరో మనిషితో సంగమాన్ని తృప్తిగా ఫీలనలేదు.

అందుకే ఆ అమ్మాయిని నగ్నంగా చూసినా దాన్ని అనుభవించాలన్న కోరిక నాకు కలగలేదు" అనుకున్నాడు మధు.

మరో ఎనిమిది మాసాల తరువాత పెళ్ళయిన మూడో రోజు రాత్రి మల్లెల మంచం మీద మధు, మట్టుముడుతున్న అగరొత్తుల మేఘాలను చూస్తూ తన పాత అనుభవాలను నెమరువేసుకోసాగాడు. ఇంతలో తలుపు మూసిన చప్పుడు మెల్లగా మువ్వల సందడితో, స్వచ్ఛంగా వున్న మనసును గుప్పెట్లోకి తీసుకున్నట్లుగా పాలగ్లాసుతో సిగ్గుతో బరువెక్కి క్రిందకు వాలిన తలతో, అతని జీవితంలో రసమధురిమలను నింపటానికి వచ్చిన అప్సర కన్యలా "గీత". అతను మెల్లగా ఆమెను తన ప్రక్కన కూర్చోబెట్టుకుని "ఏమ్... ఇదంతా సిగ్గే!"

మరో పది నిముషాలకు ఒదిగిపోతున్న అధరాలతో, ముడిపడుతున్న తనువులతో, ఒకరి కౌగిలిలో ఒకరు కరుగుతూ, దూరం లేనట్లుగా, ఒకరే అన్నట్లుగా, ఆరాటంగా, ఆర్తిగా... పరిపూర్ణమైన మనసులతో "మధు—గీత".

◆


## అపూర్వశక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశచెందకండి. శుభముహూర్తంలో గ్రహానుసారం తయారుచేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న వ్యక్తిని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడినవారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చును. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/-24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల రూ. 151/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

V.P.P.ద్వారా తెప్పించుకునే చిరునామా:

PARAS ASHRAM (W.M)

P.O. Maira Barith (GAYA)